ముత్తో నారంభింప వలెననుచున్నారు - సరిగా నున్నది. యీదశావతారనాటకము పుట్టుటకును న్ను శ్రీమృత్యుంజయనిశ్శంకభూపాలేంద్రుడు గారురచియించిన మంగళంబును ప్రతిజ్ఞావాక్యంబును దెలిపినచో దీని యుత్పత్తి మీకువిశదంబుకా గలదు కావున నవిమంయుగా బఠించెద చిత్తగింపుడు-

ఇష్టదేవతాప్రార్థన.

క॥ శ్రీపార్వతీశ్వరులకున్ । శ్రీపార్వత్యాత్మ
జులకు శ్రీకరభక్తిన్ । ప్రాపుగదలంచి మదిలో । నే
పారగ నతులొనర్తు నీప్సితములరన్

శ్రీగురుస్తుతి-

సీ॥ ఏగురుండు ద్విజాళి నెలమి సమస్త వి
ద్యారస వృష్టిచేనలర జేయు। నేకళానిధికాంత్రు
లోకాంధకారంబు స్వాలోకమున నెబిట్టంగజే
యు । నేవ్రిభాకరుడు కన్మొత్తి చూడగరాక ను
కవిఘూకంబులనుండజేయు। నేశుచిదుర్తర్కశాకం
బుశేకంబు నిలుపకను త్రీకలగలంచు ॥ నట్టిశ్రీ
సుగుణస్తు వంశాబ్జసూర్యు । సారసాహిత్యధుర్యు
నిత్యోదయ్రైర్యు । సమితచాతుర్యు మద్గురు నళిను

తింతు।నసఘ వేఙ్కటరంగనాథాఖ్యవర్య ॥

ప్రతిజ్ఞావాక్యము.

గీ॥ శ్రీకరంబుగనిళ్ళంక సీతమాంబ । పరమభ క్తిరచించిన వరదశావ । తారవర్ణన కీర్తనదనరి యుండ । వివరణము జేసిచెప్పెద విబుధులార ॥

క॥ అందముగాదతిర్తన । బొందుపరతునందు నిపుడు బుధజనులకునిం । పొందగగథాంత మంద ది । నందితహృదయుండనగుచు నైపుణిమీరన్ ॥

సూత్రధారుడు—(చెవియొగ్గి)-అట్లైపె నా భూపాలేంద్రుండుగాదు కథ నెట్లారంభించిరో డె లుపుమనుచున్నారు. చిత్తగింపుడు-

గీ॥ పూర్వదేవేంద్రుడను రాజు పుత్రుబుణ్య। జనవరునిగూర్చి జేయుప్రశ్నముల వలన । నీక థాక్రమమపుడు దయించెదీసి । వేపములతోఁబ్ర యోగింతు విబుధులార

ఓసామాజికులార ! మున్నుపూర్వ దేవేం ద్రుండనురాజుతనతనయుండగు పుణ్యజనువరు న డిగిన ప్రశ్నములపై నీకథాక్రమము దయుంచినది గావున బాత్రప్రవేశపూర్వకంబుగా దానిబ్ర యోగించెద- (నేపథ్యంబు దిక్కునంజూచి.) మా

రిష! యిటు రమ్ము ॥

(పారిపార్శ్వకుండు ప్రవేశించుచున్నాడు.)

సూత్రధారుడు—

క॥ మారిష యీసభలోదగు। వారెల్ల ద
శావతార వరనాటకముం। గోరుచునున్నారు
విన। న్నారంభింపంగ వలయుబటు మోదము
నన్ ॥

మారిష! యీసభాసదులు దశావతార నా
టకము వినగోరుచున్నారు దానియుదయంబైన
వృత్తాంతంబు నారంభింప వలయును-

పారిపార్శ్వకుడు—

ద్విపద ॥ ఓసూత్రధార నేడీకథాక్రమము।
నీసభలోనున్న యెల్లవారికిని। వీనులవిందుగా
వినుపింపదలచి। మానుగానిప్పుడు ఘనవారుభా
ర్గ। వునిశిష్యువేషంబు బొలుపొందవాని। ఘనశి
ష్యుడౌ పుణ్యజనవరువేష, మును వేసికొని సిద్ధ
ముగనున్నవారు।గనదడవేమియు గానరాదయ్యె॥

అయ్యా! యీకథాక్రమమును సభాసదులకు
వినుపింపదలచియే భార్గవశిష్యుండగు త్రివర్గో
పాధ్యాయుండును, దచ్ఛిష్యుండును పూర్వదే

వేంకటపురంబునను నగు పుణ్యజనవరుండనునను
వారికుపరి రూపంబులఁగైకొని మనవారలు సి
ద్ధముగానున్నారు తడవేమియు లేదు.

సూత్రధారుఁడు — మహాసంతోషము. అ
ట్లైనచో మన ముద్రకథానుకూలంబైన కా
ర్యంబునకు సాయితంబఁగుదము (అని తెరంజొ
చ్చుచున్నారు).

ఇతి ప్రస్తావన.



(త్రివర్గోపాధ్యాయుఁడును పుణ్యజనవరుండును
సంభ్రమించుచున్నారు)

దరువు — సౌరాష్ట్రరాగము. త్రిపుటతాళము.

అంతలోపలత్రివర్గోపాధ్యాయుఁడు వచ్చెన్ ॥ జను ॥
సంతసంబున శిష్యులుపుణ్య జనవరుఁ తోఁగూ
డుకొనివడి ॥ యంత ॥ చేతిలోపల పుస్తకంబులు
చెల్వుమీరుచునుండఁగా। నీతిశాస్త్రము శిష్యవరు
నకు నేర్పుమీరగ నేర్పుచునువడి ॥ యంత ॥
కుండలద్వయమండితంబగు గండయుగళముతోడ
ను । చండకరకరకాండని భకచమండలముతో
గూడుకొనివడి ॥ యంతలోప ॥ నిరతమును నిశ్చం

కన్యపతికి । వరములొసఁగుచు బోధించుచుండెడు।
సరసిజాక్షుని తనదుశిష్యుడు । సారెసారెకు ద
లచుచుండఁగ ॥ నంతలోపల త్రివర్గోపాధ్యాయు
డొచ్చెన్ ॥

ఉపాధ్యాయుడు—

క॥ అప్పా జనపతి యానతి । చొప్పున నీకిపు
డు నేనుపూర్వక్రముగాగన్ । జెప్పెడు నీతిగ్రం
థము । చెప్పఁగ మును బాగుగాను దెలసినదికదా ॥

అప్పా! మీతండ్రిగారైన ప్రభువుశాసనంబున
సేవెచ్చుచున్న నీతిశాస్త్రంబు నీకు లెస్సగా విశదం
బగునా?!

పుణ్యశ్రవసుఁడు—

ద్విపద॥ తెలిసినదది యెల్ల దెల్లంబుగాఁగ । న
లవడ ధర్మకామార్థంబు లిందు । గురుపితిరాపైని ఘ
నమైనపరమ । పురుషార్థమును నాకు బోధింపరై
ర । నిత్యార్థములనిట్లు సెప్పంగ నేల । సత్యమైనట్టి
దానిని దెల్పవలయు ॥

ఇదియంతయుం దెలిసినది- ధర్మార్థకామంబు
లు మూఁడును మీరు దెలిపితిరి గాని యాపైపరమ
పురుషార్థంబును దెలుపరైరి- అనిత్యంబులైనయీ

కామారుండు— అట్లనే యమ్మగారి సన్నిధికి బోయెద-(అనిలోపలకింబోవుచున్నాడు)

(పూర్వదేవేంద్రుడును పరిజనంబునుం
ప్రవేశించుచున్నారు-)

ధన్యాశిరాగము- ఆదితాళము.

వచ్చెను పూర్వదేవేంద్రుఁడు॥ ఆస్థానమునకు ॥ వచ్చెను॥ పదపడితినదగు । పరివారముకడు । ముదమునవడువగ । ముదితహృదయుడై॥ వచ్చెను॥ వందిమాగధులబృందముప్పినుల । విందుగాగ బలు విధములవాగడ ॥ వచ్చెను॥ ధరమృత్యుంజయ । నగపతినేలిన । నరహరిగొలచెడు। వరబుధజనులతో ॥ వచ్చెను॥

రాజు— ద్వారపాలా! యెవ్వరుదూరంబున వచ్చుచున్నారు· చూడుము-

ద్వారపాలుండు— మహారాజా త్రివర్గోపాధ్యాయుఁడు వచ్చుచున్నాడు.

రాజు— రావింపుము.

(త్రివర్గోపాధ్యాయుండు ప్రవేశించుచున్నాడు).

రాజు—

గీ॥ ఓయుపాధ్యాయ నాతనయుండు మీరు! చెప్పుచున్నట్టిపాఠములప్పగించి । వానితాత్పర్య

ములను మీవలన తెస్ప । గా దెలసికొనుచున్నాడు గా చె నేము॥

ఉపాధ్యాయా ! నాకుమారుండు మీవలనం జక్కగా బుద్ధివికొనుచున్నాడా, మీరు చెప్పినది తెస్పగా దెలసికొనుచున్నాడా ?

ఉపాధ్యాయుడు—

ద్విపద ॥ క్షితితలనాథ నే జెప్పినదెల్ల । నతివే గమున నాతడలవడ నేర్చి । కొనుచుండె నటు నేర్చి కొనియూరకుండ । కనుకొన్నిమరియధికప్రసంగ ములు । జెప్పుచునున్నాడు చిత్రంబుగాగ । నన్ను ఖులు సెప్పనలవిగావయ్యా ॥

మహారాజా! నేను చెప్పినది యెల్లనిమిషంబున్న నే దెలసికొనుచున్నాడు. తెలసికొనియూరకుం డక నాపైమరికొన్ని విశేషంబుల జెప్పుచున్నాడు

రాజు—(సాశ్చర్యముగా) ఆవిశేషంబు లెవ్వి-

ఉపాధ్యాయుడు—

కందాలంకారము॥ జననాథా నే జెప్పిన । ఘనీతులరీతు లెల్ల గ్రహియించుచు సీ ! తనయుం డిట్లను నివియెల్లననిత్యములగుటనాద రింపనే ౘయ్యా ॥ యీతనువునిత్యంబు గాదయ్యా ॥ ఢం

బుషీరంగని । తృంబగుపరమానం । దంబొసంగు
హారిసితగను వాసించుమా । గ్గంబు జెల్లుము నా
కల్పుడు మోహంబు ననసితులకునాద ॥ రంబులేద
యాౄ॥

మహారాజా! రాజనీతిలిఖితవని చెప్పచుండ నవియెల్ల గ్రహియించియుపిదన్నియు ననిత్యంబులుగాన పిటిమొదనాడు విశేషాదరంబు గలగను- యూశరీరం॥ నిత్యంబు గాపున నిత్యముగు పరమానందంబొసగు సారాయగానము పఠించు మార్గంబు దెలుపంగలదని తెలుపుచుచున్నాడు॥

రాజు——ఏమి అప్పుడే వైరాగ్యము జనించినాడు॥

ఉపాధ్యాయుడు——మహారాజా! ఇది యేమో జన్మాంతర వాసనయని దలంచుచున్నాడను॥

రాజు——ఎవ్వడురా యిచ్చట॥

ద్వారపాలుడు——సామీ యేమానతి॥

రాజు——కుమారుందోట్కానిపుడు॥

ద్వారపాలుండు——చిత్తము చొప్పున తోడ్కొని వచ్చెదను (అని జని కుమారుందోడ్కొనివచ్చుచున్నాడు-)

ద్వారపాలుడు——మహారాజా కుమారరాజం

కోట్లాని వచ్చితిని॥

రాజు — రానిమ్ము॥

ద్వారపాలుడు — సామీ యిదిగో మహారాజు నానతియైనది మీకు సన్నిధానంబునకు విచ్చేయుడు॥

రాజు — కుమారా రమ్ము నా చెంతం గూర్చుండుము॥

కుమారుండు — (నమస్కరించి యట్లనే చేయుచున్నాడు)

రాజు —

ద్వి॥ తనయ నీవిటు యుపాధ్యాయుని వలన।
నేర్చుకొనగ రాజనీతు లన్నియును। జనవిభుండగు
రు సమ్మతిగాగ । నిది యుద్ధకాలంబిది శాంతమిది ధర్మ
మనుచు। వాకొనగా నేరిగితివా లెస్సగాను। త్వరగాను
దీనికుత్తరమిమ్ము నాకు ॥

కుమారా! నీవిటు పాధ్యాయుని వలన రాజనీతు లన్నియును జనవిభుల యుద్ధకాలంబిది శాంతంబిది ధర్మంబని లెస్సగా నేరిగితివా ?

కుమారుడు —

గీ॥ అభ్యసించితి ధర్మశాస్త్రములను। శాస్త్ర

తానందఫలమును సంఘటింప । జేయు పరమార్థ
మును నాకు జెప్పరె । గురువులవి,యును నే గూ
ర్చుకొనుచునుంటి

అయ్యా! గురువులు చెప్పుచుండె నిథర్మకామా
ర్థంబులం దెలిసికొంటి, నాపై శాశ్వతానందంబు
గలిగించు పరమార్థం బుపాధ్యాయుండు దెలుప
లేదయ్యా నదియును నేనను సంధానము జేయు
చున్నాను॥

రాజు— (సాశ్చర్యంబుగా) మారా! నీకు పర
మార్థంబనునది యెవ్వరుపదేశించిరి ॥

కుమారుడు—అది నాకు తనంతటనే తెలియ
బడుచున్నది॥

రాజు—నీ వెరింగితి వేని నీ చెప్పిన పరమార్థ మె
ట్టిదో చెప్పుము॥

కుమారుడు—

క॥ పరమేశ్వరుడన వెలసిన । సరసీరుహ న
యను నెరిగి సతతము వానిం । బరగను పాసించుట
యే । పరమార్థంబండు(తండ్రి) పండితులెల్లన్॥

పరమేశ్వరుండైన నారాయణుం దెలసి వానిను
పాసించుటయే పరమార్థము॥

రాజు—— ఏమి శివుఁడు పరమేశ్వరుండు గాఁడా?

కుమారుఁడు ——

గీ॥ సృష్టికాలంబునను పరమేష్ఠియనియు। విశ్వపరిపాలనంబున విష్ణువనియు। ప్రళయకాలంబునందున భర్గుఁడనియు। ప్రథితుఁడైయొప్పునాదినారాయణుండె॥

ఆయాదినారాయణుండే జగత్సృష్టికాలంబున బ్రహ్మయనియు జగత్పరిపాలనంబున విష్ణువనియు జగత్సంహారకాలంబునరుద్రుండనియుం జెప్పఁబడుచున్నాఁడు-

రాజు——

క॥ నారాయణుఁడే విష్ణువు। నారాయణుఁడే శివుండునలువయునైనన్। వారిరువురవిడనాడిప। యొరుఁహానే హరినిభజింపనుదగమెవతా॥

కుమారా! నారాయణుండే తత్తత్కాలవిశేషంబులయందు బ్రహ్మయనియు విష్ణువనియు రుద్రుండనియుం జెప్పఁబడుచున్నచో బ్రహ్మరుద్రుల నిరువురవిడచి కేవలవిష్ణువునే యారాధించుటకేమికారణము

కుమారుండు—— అయ్యా! నాయభిరుచి నా

రాణునియం చేలగ్నంబై యున్నది.

రాజు — అందు కేమి కారణము

కుమారుండు — నాపూర్వజన్మవాసనయే కారణము.

రాజు —

గీ॥ అట్టివాసనయున్న యో నసవరతము । తనయ నీబుద్ధియందు స్వతంత్రముగను । నయము మీరంగ నాలోచనంబు జేసి । విష్ణువను పక్షపాతంబు విడువరాదా ॥

కుమారా! నీకట్టివాసన యున్నచో నీబుద్ధిని స్వతంత్రంబుగా నాలోచించి [illegible]తంబు విడువ రాదా?

కుమారుండు —

ద్విప॥ నామదినాలోచనము జేయుచున్నపుడు । దామోదరుని గొల్వ దగు కారణములు । గనుపడు నలువను గిరకంటు గొలువ । గను గుహేతు ప్రల్గాన రావయ్యె॥

నాబుద్ధి నాలోచించునప్పుడు నారాయణుని సేవించుటకుం దగిన కారణంబులుగాం నవచ్చుచునే యున్నవి.

రాజు — నీకుంగను పట్టు కారణంబులం
ప్పగలవా ?

కుమారుడు — చెప్పగలను-(అంతట ద్వారపా
లుండు వచ్చి)-మహారాజా దేవిగారైన లావణ్యవ
తిగారు దేవర వారిదర్శనంబునకుం బైనంబయియు
న్నవారని చేటివచ్చి చెప్పుచున్నది- యేమి సెలవు-

రాజు— ఇందు మాడంగూడని వారు లేరు- వ
చ్చుటకు మందిసమయం బేయని దెలుపు మనుము

ద్వారపాలుడు— అట్లనే (అని పోవుచు
న్నాడు)

(లావణ్యవతియు జెలికత్తెయుం బ్రవేశించుచున్నారు-)

దరువు — బేగడరాగము - చాపుతాళము -

లావణ్యవతివచ్చెను । రాజసభకు॥ లావణ్య
వతివచ్చెను॥ భావసంజాతునిపడతియొకోయని ।
సావధానులగుచు । సామాజికులుజూడ ॥ లావ
ణ్యవతి॥ యింతియొ కాంతునిదంతియొ మల్లెపూ
బంతియొ కాంతులదొంతియొ యనుచుండ ॥ లా
వణ్య॥ తమ్ములబోలు పాదమ్ములు కుందబృందమ్ములనే
లుదంతమ్ములుగలిగిన॥ లావణ్యవతి॥ చెలికత్తెతనద
గు చెంతవచ్చుచునుండ । సలలితముగ నంచచంద

మునడచుచు ॥ లావణ్య ॥ అనయమునిశ్శంకజనప
తి నేలిన । వనజాక్షునిదలచు తనయునిబోధం
ప ॥ లావణ్యవతి ॥

లావణ్యవతి—(చెలికత్తెనుద్దేశించి)

గీ॥ సకియరో బాలుడధిక ప్రసంగములను। జే
యుచున్నట్టులాజ్ఞలు జెప్పవాని। నార్యపుత్రుడు
రావించెనాగ్రహమున । ననుచు వింటని మదిగంప
మదియొనర్చు ॥

ఓసి మాలినీ! కుమారుండు తనపైనధిక ప్రసంగం
బుల జేయుచున్నాడని యొజ్జగారు దెలిపిరని
యనటపై నార్యపుత్రుడుగారు కోపించివానినిర
ప్పించిరనియు పరిచారికవలన వింటినది నావనం
బునగంపము చేయుచున్నదే చెలి-

మాలిని—

క ॥ అమ్మా రమ్మా జనపతి । సమ్మఖమునకిపుడు
మీరు సనమీమఖప। ద్మమ్మగనిన నాతనికో। పమ్ము
శమించును గదమ్మ బాలునిమీదన్ ।

అమ్మా! మీరు వేగము మహారాజుగారి యొద్దకు వి
చ్చేయుట మంచిది- తమ మోముజూచినంతనే మ
హారాజుగారి కోపము శమించును (అని యుభ

యలునడచుచున్నారు-)

రాజు — (సుందరంజూచి) దేవివచ్చుచున్నది. యాసనముసిద్ధము జేయుము పచారకా?

(ఉపచారకుండాసనము నుంచుచున్నాడు)

రాజు— (దేవిం గాంచి గౌరవించి)-

ద్విపద॥ వచ్చితంటిరా నీవు మంచికాలమున। వచ్చితివి పుత్రవరుడబ్బురంపు। నుడివుల జెప్పుచునున్నాడు నేను। నడుగుచు నుంటినా యాప్రశ్నములను॥

దేవినీవు మంచిసమయంబుననే వచ్చితివి నీకుమారుండ బ్బురపుమాటలం జెప్పుచున్నాడు-అందుకునే ప్రశ్నంబులనడుగుచున్నాను

లావణ్యవతి—

గీ॥ ఆర్యపుత్రుడుగారు మీరాగ్రహంబు। మానిబాలుని బోధింపవలయుగాని। యిటులగోపించుచో గుజ్జయేమిచెప్ప। బోవుతద్వాక్యముల లక్ష్యబుద్ధియేల॥

ఆర్యపుత్రుడుగారూ! మీరుసైరించి బుద్ధి జెప్పి బుజ్జగించవలెంగాక కోపించినచో కుఱ్ఱయేమి చెప్పగలవాడు- వానిమాటలయందు లక్ష్యబుద్ధినుంచ

నేల? (అనిపగికి కుమారు నుద్దేశించి॥)

దరువు — ముఖారిరాగము - చాపుతాళము

పలబాలక । యిటులవింతల జెప్ప॥ నేల॥ చాలుచాలురసికుజనకుని మోక్రిల నెక్కుడుమాటలాడుట॥ యేల॥ గురువు జెప్పిన। వరినీకు లెల్లను। గురుతుగా జదువకను మటిమటి। పరమధర్మము దెలుపుమనియెద॥ వేల॥ అనుపయోగముశైన వాదములాడి జనకునకు కోపముఘటించుట చాల మోసముగాదురా॥ యేల॥ ధరమృత్యుంజయ నరపతి నేలిన। నరహరిను పాసించు మార్గము । నెరుగడీ గురువను చునిచ్చుట॥ నేలబాలక యిటులవింతలు జెప్ప॥

పుత్త్రా ! నీవిట్టి వింతమాటలు చెప్పుటమాని తండ్రిగారి చిత్తము ననుసరించి యొజ్జగారు చెప్పినటుల జదువుటమానియెప్పుడు వాదము లేల జేసెదవు॥

కుమారుడు:—

ద్విపద॥ తల్లిరో జనకుని డగ్గర గపట। మెల్లవారికి గూడదీ కారణమున। నే నెరింగిన దెల్ల నిక్కంబుగాను। మానక వినుపింతు మన్ననతోడ॥

అమ్మా! నాయనగారి సన్నిధానంబున గపటంబు సేయకూడదు - కావున నే నెరింగిన మాటలు

నిక్కంబుగా విన్నవించుచున్నాఁడను॥

రాజు—

గీ॥ యీతఁడబ్బురమగు మాటలెల్లనిచట। జె
ప్పుచున్నాఁడు నేనును జెప్పుమంటి। మగువరోపి
కు బల్కెడుమాటలెల్ల। విందుమిప్పుడు నీనులానం
ద మొంద॥

దేవీ! యీ కుమారుండబ్బురంబులైన విశేష వా,
క్యంబుల జెప్పుచున్నాఁడు- అవి విందము- (కుమారు
ను నుద్దేశించి) ॥ కుమారా ! నిన్నడిగిన మాటల కు
త్తరంబుల జెప్పుము భయపడవలదు॥

కుమారుడు:—అట్లనే విన్నవించెద చిత్తగింపుము

గీ॥ సజ్జనుల కెందునైన దుర్జనులవలన। నాప
దలుగల్గునపుడు దానచటనుండి। ఘనులబోచుట
సర్వేశ్వరునకు చిహ్న। మదియు నారాయణుని
యందు నలరుగాదె॥

సజ్జనులకు దుర్జనులవలన నాపదలు గలుగున
పుడు తాను సన్నిహితుండై వారలరక్షింపుములో
కంబున ధర్మమునుస్థాపించుట సర్వేశ్వరునకు లక్ష
ణము- అదియు నారాయణునియందు నెల్లంబ
గుచున్నదిగాదా?

రాజు—యేమియొకొ్కకచోట బ్రహ్మాయు రుద్రింతు నట్లు సేయ లేదా?

కుమారుడు—అది కలదనుట వినుచున్నాము- నారాయణుండట్లు సేయుట సర్వలోకప్రసిద్ధము.

రాజు—అదియేమి?

ట కుమారుడు—

తు7 గీ॥ ఆదినారాయణుండనే కావతార। తతిని మనిుజులకు నెల్ల బ్రత్యక్షముగను। రూపముల దాల్చి బోరుచుటరూఢి బ్రహ్మ। కాలగిళులట్లు సేయుట గానరాదు॥

అయ్యా! తమచిత్తంబునకు విశదంబైయుండలేదా? నారాయణుం డనేకావతారంబుల నెల్లర మనుష్యులకుం బ్రత్యక్షంబుగా రూపంబులందాల్చి రక్షింపుచున్నాడుగాడా? అట్లుబ్రహ్మాయు రుద్రుండునుం జేయుటగానము.

రాజు—నారాయణుండట్టి రూపంబులం దాల్చినాడా?

కుమారుడు—అందుకేమి సందేహాము-

రాజు—అయితే నట్టిరూపంబులెన్నిపలుక గలవు చెప్పుము-

కుమారుడు—

గీ॥ ఆదినారాయణుం డనంతావతారు । డనును సర్వపురాణంబులందు జెప్పు । బడియె పదియవతారములు ప్రకటితములు । వానివివరింతు నేననివార్యభక్తి॥

నారాయణున కనంతావతారంబులు గలవని పురాణప్రసిద్ధంబే. అయినను దశావతారంబులు సకలజగత్ప్రసిద్ధంబులు. అనతిదీర్ఘమైనచో నొక్కొక్కటి వక్కాణించెద॥

రాజు—ఆయవతారంబులం జెప్పి యొక్కొక్కటి క్రమంబుగా గనుపింపం జేయుము కుమారా?

కుమారుడు—

శ్లో॥ మత్స్యఃకూర్మోవరాహశ్చ నరసింహశ్చ వామనః । రామోరామశ్చరామశ్చ బౌద్ధః కల్కి స్తథైవచ॥ అని జగత్ప్రసిద్ధమే గదా। వాటినొక్కొక్కటిచొప్పున క్రమంబుగా గనుపింపం జేసెద చిత్తగింపుడు॥

రాజు— ముందుగా మత్స్యావతారం బెట్టిదో చూపింపుము॥

కుమారుడు—(కన్నులుమూసి ధ్యానంబు జేసి)

దరువు — ఆహిరిరాగము - చాపుతాళము

నారాయణ లక్ష్మీనాయకనిన్ను। కోరిగొలచెద
... సారెసారెకునిన్నుసన్నుతిజేతు
... కోరికదీర్చుము॥ నారా
... ధర! ... ధారతుకభక్త
... ... హాన నీదుపద
... ... ట జూపి
... మృత్యుంజయ। జననాథపా
... సనుసాదుపిన్నపమాలించి॥ నారా॥

ఓజగదీశ్వరా! దేవరవారియవతారంబు లొ కొకటిగా సాక్షాత్కరింపవలయుననిమాతండ్రిగారత్యాదరంబుతోనున్నారుగాన నీసభలోనున్నవారలకందరకును సపరివారంబుగా దర్శనం బొసంగి రక్షింపవలెనుహొత్తా .(తండ్రివంకదిరిగి) శ్రీమన్నారాయణ మూర్తివారుమత్స్యావతారులై జయవిజయులతోగూడనావిర్భవించుచున్నారు.

{ శ్రీమన్నారాయణ మూర్తివారి
{ నిజయవిజయులడిగెడి ప్రశ్నము.

గీ॥ ఎవ్వరయ్యమీరలేపేరుగలవార। లెచట

ఁగిందువారలిచటకిప్పు। డేమికారణమున నేగుదెం
తిరెట్టి ; మహీమగ్లువారొమాట జెపుడు॥

కందాలంకారము॥ మీయొక్క వేషభావలు ।
మీయొక్క పరితాపములను మీచరితంబుల్ । మీ
యొక్క పేరు వేశుభ। దాయక సెలవివ్వవలయుదై
వలలామా । తారకనామా । తత్వాబ్ధిసోమా ॥
చారుతరంబగుకారుణ్యమున తమ। తీరంత దెల్పుడి
తియ్యనిపలుకుల॥ దైవలలామ ॥

{ శ్రీమన్నారాయణమూర్తివారు
జయవిజయుల కిచ్చెడియుత్తరము }

గీ॥ జయవిజయులారమద్భక్తిచతురులార। వే
టతోమీరలిప్పుడువిశదఫణితి। మమ్మునడిగినసంగ
తులిమ్ముగాను। దెల్పెదమమీరువినరయ్యదీక్షతోడ॥

కందాలంకారము॥ మాయొక్క పూర్వవృత్త
ము। మాయొక్క పరితాపములను మాచరితముల
న్। మాయొక్క పేరునూరును । బాయకదెల్పె
దముగాన బాగుగవినుడీ । సత్యముగాను బల్కెద
మనుడీ ॥ చెప్పచోద్యములైన । గొప్పసంగతుల
ను । జెప్పుమనుచుమీర । లిప్పుడడుగుటవలన ॥
తప్పకవినుడీ॥

సీసాలంకారము॥ అఖిలదేవతలకు నధిపులము
సుమాకు నాదినారాయణుం డనెడు పేరు । చేత
వైకుంఠమన్ శ్రీకరంబగు లోకమందు వసింపుఁ
మాన్యఘనశక్తి । నఖిలజగంబుల నమితకృపాసృష్టి
బరిపాలనము సేయు ప్రభువులము । యాదిలక్ష్మీ
దేవి యమరివత్సమునందు మాకు భార్యగనుండె మ
హిమవెలయు । మా పుత్రులా బ్రహ్మ మన్మథులను
వారు మాయొక్క భక్తులు మానివరులు । గానసిరీ
తిగా భువిఘునతమీర । దుష్టదనుజాళి శిక్షయుశి
ష్టకోటి । రక్షణంబును గావించిగక్తితోడ । చిత్ర
వేషములను మేము జేతు మెపుడు । చేసెడిలక్ష్మీకల
ము వినుడు॥ ఆవిధముగ జేయు చానందమొందుచు ।
సేవకులను బ్రోవ సేమమలరగాను॥ జేతు మెపుడు॥

గీ॥ అటుల జగములబ్రోచుచు నరయుచుండ ।
సోమకుండను పేరిటి సోమకుండు । వేదములదొం
గిలించుచు వితతవార్ధి । లోనజొచ్చెనటంచును బూ
నివినుము॥

కందాలంకారము॥ మచ్ఛంపురూపమిప్పుడు ।
ముచ్చటతో దాల్చియమిత మోదంబలరన్ । హె
చ్చగు వారిధిలో వేస । నచ్చెరువుగ జొచ్చి వాని । న

వేదముల॥ తెచ్చి బ్రహ్మకిచ్చి మోదమున। కా
వ్యమున మేము కమనీయమత్స్యావ। తారులమై
తి। దానవునిష్టు ॥ డంచి వేదముల ॥

(పుణ్యజనవరకృతస్తుతి.)

దరువు—సారంగరాగము- ఆదితాళము-

మచ్ఛంపు రూపమొందెనయ్య। నారాయణ
మూర్తి॥ మచ్ఛ॥ మచ్ఛంపురూపునై మునిముచ్చ
సోమకుమ్రించి। వచ్చి వేదముల బ్రహ్మకిచ్చుమచ్ఛ
ము చేత॥ మచ్ఛ॥ ఇందిరారమణుడు। మందరగిరిధరు
డు। చందనశోభితసుందరకాయుడు॥ మచ్ఛంపు॥
భక్తమందారుడు। ముక్తామణిహారుడు। నక్తంచర
సంహారుడు। ముక్తి ప్రదాయకుడు॥ మచ్ఛ॥ ము
రళీవినోదుడు। మోహనరూపుడు। సరసిజనేత్రు
డు। గిరహాసవక్త్రుడు॥ మచ్ఛంపు॥ శ్రీకర నిశ్శం
క। మృత్యుంజయాఖ్య శు। భాకరు నేలిన। యువ
నీ నీలాధవుడు॥ మచ్ఛంపురూ॥

మంగళము

దరువు—సురటరాగము - చాపుతాళము.

మంగళం మంగళం। భవతుసదా॥ మంగళం॥

మచ్ఛంపుదేవునకు। మదనగోపాలునకు। సచ్చరి
త్రునకు లసచ్ఛీలునకు ॥ మంగళం ॥ మ॥ నిజనపా
లునకు। ఘనభక్తలోలునకు। వినుతగుణజాలునకు
విఖ్యాతశీలునకు॥ మంగళం॥ నిగమాంతవేద్యునకు।
నగణితబలునకు। ఖగరాజవాహునకు। నగరాజధీ
రునకు ॥ మంగళం ॥ శ్రీమన్మృత్యుంజయ క్షితీశ్వరాధి
నాయక। నిత్యాయుః ప్రదునకు। సత్యచరిత్రున
కు ॥ మంగళం॥

కూర్మావతారకథ.

ప్రశ్నము.

గీ॥ ఎవ్వరయ్య మీరలే పేరుగలవార। లెచ్చట
నుండువార లివటకిప్పు। డేమికారణమున నేగుదెం
చితిరెట్టి। మహిమగల్గువారో మాకుజెపుడు॥

కందాలంకారము॥ మీయొక్క వేషభావలు।
మీయొక్క ప్రతాపములను మీచరితంబుల్। మీయ
వతారము వేసుభ। దాయకనెలవివ్వవలయు దై
వలలామా। తారకనామా। తత్త్వాబ్ధిసోమా ॥
చారుతరంబగుకారుణ్యమున దమ। తీరంతదెల్పు
డు తియ్యనిపలుకుల॥ దైవ॥

ప్రత్యుత్తరము.

గీ॥ ద్వారపాలులార ధన్యజీవనులార। మీర
లిపుడు మమ్ముఁగోరియడిగి। నట్టికథలమేము నద్భు
తంబుగ మీకు। దెల్పెద మదివినుడు తేటమీర॥

గీ॥ దేవదానవగణములు దీక్షచేత। క్షీరసా
గరము వరచిచిత్రఫణితి। మందరముకవ్వముగ జే
సి మథింపవెలయ। మథనమొనరించి తద్భారము
[illegible]ంపగనుట॥

కందాలంకారము॥ ఆయమరులు సురగణము
లు। బాయకనామందరాద్రి భారముదామున్।
మోయుటకుశక్తిలేమిన్। జేయాడకనుండె రను
చు జైచ్చెరవినుచున్॥ వారివెతలనచ్చోటగనుచు॥
అచ్చరువుగానిప్పు। డను వైనకూర్మంపు। హెచ్చు
రూపముదాల్చి। యీమందరము నెత్త॥ జైచ్చెరవి॥

స్తుతి

దరువు—సారంగరాగము- ఆదితాళము.

కూర్మావతారుడై నాడయ్యా॥ నారాయణ
మూర్తి॥ కూ॥ కూర్మితో మందర 'కుధరము నెత్తుచు।
పేర్మినిసురలను బెంచెడుకోర్కెతో॥ కూ॥ భక్త
జనావనుడు। భవభయనాశనుడు। ముక్తిప్రదా

యశ| మూర్తి గోపాలుడు॥ కూ॥ శ్రీవత్సలాంఛనుడు| శ్రితజనపాలుడు| గోవర్ధనోద్ధరుడు|భావజజనకుడు॥ కూ॥ అవని శ్రీమృత్యుంజయజనేశపాలకు| డవునట్టి శ్రీహరియచ్యుతభంగని॥ కూర్మావ॥

మంగళము

దర పు—సురటరాగము- అటతాళము.-

మంగళం మంగళం॥ భవతుసదా॥ మంగళం॥

కూర్మావతారునకు కోమలాకారునకు| నిర్మలమూర్తికి నిత్యానందునకు॥ మంగళం॥ రాకేందువక్త్రునకు రాజీవనేత్రునకు| శ్రీకరరూపునకు శ్రితజనపాలునకు॥ మంగళం॥ గోపికావనునకు గోపాలదేవునకు| పాపవిదూరునకు| నాపదుద్ధారునకు॥ మంగళం॥ పతితపావనునకు|నతులవిక్రమునకు| సతతానందునకు| సన్మునిధ్యేయునకు॥ మంగళం॥ శ్రీమన్మృత్యుంజయ క్షితినాథపాలునకు|సామజవరదునకు| సకలార్థప్రదునకు॥ మంగళం॥

వ రా హా వ తా ర క థ.

ప్ర శ్న ము.

గీ॥ఎవ్వరయ్యామీర లేపేరుగలవార| లెవట

హింస వారలిచటకిప్పు। డేమికారణమున నేసు డెంపితిరెట్టి। మహిమగల్గువాగో మాకు జెపుడు ॥

కందాలంకారము॥ మీయొక్క వేషభాషలు। మీయొక్క ప్రతాపములను మీచరిత్రంబుల్ । మీరువతారము వేషభ । దాయకస్సెలవివ్వవలయు దైవలలామా । తారకనామా। తత్వప్రసోమా॥ చారుతరంబగు । కారుణ్యమున దమ। తీరంతదెల్పుము తియ్యనిపలుకుల॥ దైవ॥

ప్రత్యుత్తరము.

గీ॥ భక్తవరులార మద్భక్తి భవ్యులార । రక్తితో మీర లమితప్రసక్తి చేత। మమ్మునడిగిన పూర్వోత్తరమ్ములిపుడు। తెల్పెదముగాన వినరయ్య దీక్షతోడ॥

గీతాలంకారము ॥ కాంచనాక్షుడిపుడు కడు పరాక్రమమున । పుడమినెల్ల జాపపోల్కి జుట్టి। పోవునటనెడివార్త బొల్పుగవిని మేము । వానినిపుడు జంపి వసుధ నేలగను । వచ్చితిమిపుడువాసి మీరగను ॥ మోహనమైన వరాహావతారమును। సాహసమొప్పగ సంతోషమునదాల్చి ॥ వసుధ నేలగనూ ॥

స్తుతి

దరువు — సారంగరాగము - ఆదితాళము.

వరాహావతారుడైనాడయ్యా॥ నారాయణమూర్తి॥వరా॥వరహావతారుడగుచు।సురుతరక్రోధమున॥ దురితాత్మగాంచనాక్షు। దుని మెదువాంఛనిపుడు॥వరా॥ కాంచనచేలుడు కరుణావిశాలుడు।పాలించితశీలుడు।పరమకల్యాణుడు॥ వరా॥ దీనదయాళుడు।దివ్యాంగసహితుడు। మానితశీలుడు। మానీంద్రపాలుడు॥వరా॥జగదేకరక్షకుడు। నిగమార్థగోచరుడు। మృగరాజసదృశుడు। నగణితవిక్రముడు॥ వరా॥ శ్రీకర నిశ్శంక। మృత్యుంజయాహ్వాయ। ప్రకటభూవరు। పాలించుశ్రీహరి॥ వరాహావతారుడై నాడయ్యా॥

మంగళము

దరువు — సురటరాగము- అటతాళము.

మంగళం మంగళం॥ భవతుసదా॥ మంగళం॥ వరహావతారునకు। గిరివరధరునకు । మురహరునకువర।క్షేమునిహృద్విహారికి ॥ మంగళం ॥ నిస్తులయశునకు। శస్త్రప్రభావునకు। విస్తృతాచారునకు। వీశాధిరోహునకు॥ మంగళం ॥ ఇందిరారమణున

ను। సుందరాకారునకు । కుందేందుసితయశో ।
బృందసమేతునకు । మంగళం ॥ శ్రీమన్నృత్యుంజ
య క్షితినాథపాలునకు। కామితప్రదునకు । కరు
ణాంతరంగునకు॥ మంగళం మంగళం ॥

నృ సిం హా వ తా ర క థ

ప్రశ్నము-

గీ ॥ ఎవ్వరయ్యామీర లేపేరుగలవార। లెచటను
న్నుంటువారలిచటకిప్పు। డేమికారణమున నేగుదెం
తిరెట్టి! మహిమగల్గువారో మాకుజెప్తు॥

కందాలంకారము॥ మాయొక్క వేషభావము।
మీయొక్క ప్రతాపములను మీచరితంబుల్ । మీ
యవతారము వేషభా। దాయక సెలవియవలయు॥
దైవలలామా। తారకనామా॥ తత్వాబ్ధిసోమా ।
చారుతరంబగు కారుణ్యమునతమ । తీరంతదెల్పు
డు తియ్యనిపలుకుల॥ దైవలలామా॥

ప్రత్యుత్తరము.

గీ॥ ద్వారపాలులార ధన్యజీవనులార। మీగ
లిపుడుమమ్ము కోరియడిగి। నట్టికథలనిప్పు డర్భకం
బుగమేము । దెల్పెదమువినుండు తేటపడగ ॥

గీ॥ భక్తవర్యుడైన ప్రహ్లాదుబట్టుచు। కనకకశి
పుడిపుడు కదిన వాధ। బరచుచున్నవాడు సరగున
వినిమేము। మనమునందు కోపమతిశయిల్ల॥

గీతాలంకారము॥ నారసింహావతారంబు ఘో
రభంగి। బూనియారాత్రి సాధము పొంకమణచి।
మాకు ప్రియభక్తుడైన ప్రహ్లాదుబ్రోచు। కోరిక
నువచ్చినారము వైరమెసగగను॥ గోళ్లను వాని
జీరెదమనుచు। ఘోరాత్మకుడనుజ శూరునిపుడు
బట్టి। మారాడనివ్వక। ఘోరాజిదుని మెదము॥
విరులమగుచు। గోళ్లను వానిజీరెదమనుచు॥

స్తుతి

కరువు—సారంగరాగము- ఆదితాళము-

నరసింహారూపుడైనాడయ్యా॥ నారాయణమూ
ర్తి॥ నరసింహా॥ కరమొప్పగహిరణ్యకశిపుడై
తెయుని। యురమును గోళ్లతో జీరజీరజీరను॥
నరసిం॥ దురమునసురరిపుడును మునిప్పుడు। సురు
చిరకరుణతో।సురలనుబ్రోవను॥ నరసిం॥ శ్రీపతి
మానవసింహాకృతితోడ। నేపునదనుజాసిరూపు
మాపుటకు॥ నరసిం॥ గజపతివరదుడు। నగప
తి సెరుసు। ద్విజరాజ వాహనుడు। దివ్యస్వరూపు

డు ॥ నరసిం ॥ ఫణిశ్రీమృత్యుంజయధరణీశపాలుడు । కిరుణాసముసృడు కాంచనచేలుడు ॥ నరసిం ॥

మంగళము

దరువు — ధన్యాసిరాగము. ఆదితాళము.

శ్రీరమేశనందితసద్భ్రితమంగళం। శ్రీరాజిత వైభవాకార మంగళం ॥శ్రీర ॥ బాధితాఘసంచయసం వేదమంగళం । సం । బోధానందైకారిచిత్తబోధ మంగళం ॥శ్రీర ॥ శృంగారలీలావిహారరంగమంగళ । వి। హంగవాహానశుభాంగమంగళం ॥ శ్రీరమేశ ॥ పాలితనిశ్శంకభూమి ।పాలమంగళం । సల్లాలిత్యనారదగానలోలమంగళం । శ్రీరమేశనందితస్వాశ్రితమంగళం ॥

వామనావతారకథ.

ప్రశ్నము.

గీ॥ ఎవ్వరయ్యా మీరలేపేరుగలవార। లెచట నుండువారలిచటికిప్పు। డేమికారణమున నేగుదెంచితిరెట్టి । మహిమగల్గవారొమాకు జెప్పుడు

కంధాలంకారము॥ మీయొక్క వేష భావలు।

మీయొక్కపరితాపములను మీచరితములన్ । మీ
యవతారమువేళుభ । దాయికసెలవీయవయ్యాన
దైవలలామా ॥ తారకనామా । తత్వాబ్ధిసోమా ।
చారుతరంబగు కారుణ్యమున తమరంతదెల్పుతీా
డు తియ్యనిపలుకుల। దైవలలా ॥

ప్రత్యుత్తరము-

గీ॥ ద్వారపాలులారధన్య జీవనులార । వ
స్తు మీరలిపుడు నెమ్మితోడ । నడగినట్టికథలన
ద్భుతంబుగ మేము। దెల్పెదము విన్నుండు తేటపడగ ॥
క॥ బలిచక్రివర్తిదుస్సహ । బలవంతుడగుచు
నిపుడుబహువిధములుగా । సిలగొప్పదాతయగు
చును। మెలగుచునున్నట్టికథల మేమునుపినుచున్।
కం దాలంకారము॥లలిహామనావతారము। చ
లమున మేమిపుడుదాల్చిచాతుర్యముతో। సిలమూ
డడుగులనిమ్మని । దలమునగోరుచునువాని తలపై
పదమున్ ॥ బట్టిగనుంచి। పరిబలుచుమేము । అ
ళ్ళము దలముతోడ బలిచక్రివర్తిని। బలిమిపాతాళ
మునబడద్రొక్కి వేగమే ॥ తలపైపదమున్ ॥

స్తుతి

దరువు — సారంగరాగము- ఆదితాళము-

వామనావతారుడయ్యెనయ్య ॥ నారాయణ
మూర్తి॥ వామ ॥ వామనావతారుడగుచు । భూ
మినిమూడడుగులడిగి। తామసమున బలినిభుజగధా
మవాసునిజేయ ॥ వామనావ ॥ దిక్కులేనిదీనజ
నులు దీక్షతోడననొక్కసారె । యక్కరతో స్తో
త్రంజేయ । మక్కువతో బ్రోచుసామి ॥ వామ
నావ॥ నాగరాజునిబ్రోచినట్టి భోగిరాజశయనుం
డితడు । యోగిరాజపూజితుండై యొప్పగజగము
లనేల॥ వామనావతారుడై॥ క్షితిని శ్రీమృత్యుం
జయ క్షితినాథపాలుడైన । యతులపరాక్రము
డాదినారాయణుడు॥ వామనావతారు॥

మంగళము

దరువు — సురటరాగము- ఆటతాళము

వామనావతారునకు। భీమవిక్రమునకు॥ కోమ
లాకారునకు। కోటిస్మరసుందరునకు॥ మంగళం ॥
సీతాసమేతునకు। వాతాత్మజవరదునకు। పాతక
హారునకు। క్ష్మాతలాధీశునకు ॥ మంగళం ॥ వాస
వానుజునకు। వసుదేవపాలునకు। భాసురయశున
కు। దాసపోషకునకు॥ మంగళం॥ అత్యంతనిజభక్త

మృత్యుంజయాహ్వయ। క్షిత్యధినాయక। నిత్యా
యుః ప్రదునకు॥ మంగళం మంగళం॥

పరశురామావతారకథ

ప్రశ్నము-

గీ॥ ఎవ్వరయ్య మీర లేపేరుగలవార। లెచట
నుండువార లిచటికిప్పు। డేమికారణమున నేగుదెం
చితిరట్టి। మహిమగల్గువారొ మాకుజెపుడు॥

కంద్వాలంకారము॥ మీయొక్క వేషభావలు।
మీయొక్క ప్రతాపములను మిచరితంబుల్।మీయొ
క్క పేరువే శుభ। దాయక సెలవివ్వవయ్య దైవ
లలామా। తారకనామా। తత్వాబ్ధిసోమా॥ చా
రుతరంబగు కారుణ్యమున తమ। తీరంత దెలుపు
డు తియ్యనిపలుకుల॥ దైవలలామా॥

ప్రత్యుత్తరము.

గీ॥ జయవిజయులార మద్భక్తి చతురులార। వే
ట్క తో మీరలిప్పుడు విశదఫణితి। మమ్మునడిగినసం
గతులిమ్ముగాను। దెల్పెదముగాన వినరయ్య తెల్ల
ముగను॥

కంద్వాలంకారము॥ త్రేతాయుగంబులో దు।

ర్నితిగ విహరించినట్టి నృపగణములకున్। యాతన
లొనరింపగ మే। మీ తీరుగ యూఘులోడ నేతేరం
గన్॥ పరశురామఖ్యాతిమీరంగన్॥ భూతలమున
రాజజాతుల ఖలముల। నాతతజవమున। నణచివ
చ్చితిమిపుడు ॥ చాతుర్యముననూ ॥

స్తుతి

తరువు — సౌరంగరాగము - ఆదితాళము.

పరశురామ రూపుడైనాడయ్యా॥ నారాయ
ణమూర్తి॥ పరశు॥ పరశురాముడగు చు గొప్ప। ప
రశువునదుష్టధరణీ। పతుల త్రేతాయుగమునందు।
వరుసదురించినట్టి శ్రీహరి॥ పరశు। తండ్రియాజ్ఞ
మీరక । తల్లినినరికి మరల । తండ్రికరుణచే
త తన। తల్లిని బ్రతికించిన సామి। పరశు॥ ధరణీ
పతుల శిరములను। తరుచుగాబడగొట్టి స్వర్గ। పు
రికి నేగుటకును మెట్లు। వరుసగాగట్టించిన సామి॥
పరశు॥ శ్రీయుత నిశ్శంక మృత్యుంజయావనీ ।
నాయకుబోచిన నాధుడు నారాయణమూర్తి॥
పరశురామ ॥

మంగళము

దరువు—ధన్యాసిరాగము - అటతాళము

శ్రీపరశురామునకు శివమంగళం॥ సదాజయ మంగళం॥ సత్యచరిత్రునకు। నిత్యపవిత్రునకు। క్షి త్యధిపరిపునకు। నిత్యకళ్యాణునకు॥ మంగళం॥ భీ మవిక్రమునకు। సోమార్కనేత్రునకు। సామజవ రదునకు। కామశతసుందరునకు॥ మంగళం॥ లస దబ్జవక్త్రునకు। లసదబ్జగ్రీవునకు। లసదబ్జహస్తున కు। లసదబ్జనేత్రునకు॥ మంగళం॥ నియత శ్రీమ్ప్ర త్స్యంజయ। నిశ్శంకభూమీశునకు। జయ సంతతైశ్వ ర్యసంపత్ప్రదాయకునకు॥ శ్రీపరశురామునకు శి వ మంగళం॥

శ్రీ రా మా వ తా ర క థ.

ప్రశ్నము.

గీ॥ ఎవ్వరయ్యామీర లేపేరుగలవార। లెచట నుండువార లిచటికిప్పు। డేమికారణమున నేగు దెంచితి రెట్టి। మహిమగల్గువారో మాకుజెపుడు॥

కందాలంకారము॥ మీయొక్క వేషభావములు। మీయొక్క ప్రతాపములను మీచరితంబుల్। మీ యొక్క పేరు వే శుభ। దాయక సెలవివ్వవయ్య

దైవలలామా॥ తారకనామా! ప్రత్యర్థిస్తోమా॥
చారుతరంబగు కారుణ్యమున తమ। తిరంతదె
ల్పుమ! తియ్యనిపలుకుల॥ దైవలలామా॥

ప్రత్యుత్తరము-

గీ॥ ద్వారపాలులార ధన్యజీవనులార! మీర లిపుడు మన్నెకోనియడిగి! నట్టికథనమేమొ నద్భుతఘంగిని! దెల్పగలము వినుడు తేటపడగ॥

గీ॥ రాక్షసేశ్వరుండైనట్టి రావణుండు! విపుల కామాంధుడగుచును బట్టుగ! శ్రీయుతంబగు మా పత్ని సీత నిపుడు! మాయ చేగొనిపోవుట మాకు దెలిసి॥

కందార్థము॥ రామావతారమున మే। మామాంసాశనుని జంప యతిశయ మొప్పన్। మామంద గాన నిప్పుడు। సేమంబుగ వచ్చి యుం ఛ। శ్రీకరముగనూ॥ మాచిత్తమందు చెంగలింపగ నూ॥ మేమిప్పుడీరీతి। గామహానియశ్రీ। రామావతారులనై। నామభక్తులారా॥ శ్రీకర ముగనూ॥

స్తుతి-

దరువు — సారంగరాగము ఆదితాళము-

రామావతారుడైనాడయ్యా॥ నారాయణమూ

8 ॥ రామావతారుడైనాడయ్యా॥ రామావతా
రుడనుచు । రావణుని జంపి । పేర్మితోను
కలను వారించిన శ్రీరామచంద్రుడు ॥ రామా ॥ దశర
థమహారాజతనయుడగుచు । దశదిశలం
దు ఘనయశము బెంపారగ । రామా ॥ ఏకపత్నీ
వ్రతుడై । పాపమి మోచనుడై । పతితపావను
డై । నామమహిమ ॥ రామా ॥ వలిమోక్ష
మున । గాలింగి ... । పాలనము । శ్రీరాముని
కి బరగనిచ్చుటకు ॥ రామావతార ॥ అపరశ్రీ
మృత్యుంజయాధీశ పాలకు । ఉపనిషత్ శ్రీహరియ
వ్యుతభంగని ॥ రామావ ॥

మంగళము-

రాగము ... తాళము

మంగళమని మంగళమని మంగళమనరే । నూ
ర్యాందులోచనునకు శుభమంగళం ॥ వజ్రాలహా
రతులువనితలివ్వగా । రమణమైన । రవలసా
మ్ములురాములోసగిరి ॥ మంగళ ॥ ముత్యాలహార
తులు మునితలివ్వగా । రమ్యమైనరత్నసరులురా
ములోసగిరి ॥ మంగళ ॥ పగడాలహారతులుపణ
తులివ్వగా । రాజతంపుగారుడములురాములోస

గిరి ॥ మంగళ ॥ నిర్మలంకదువలయేశుడు నివ్వాళ్లవ్వగా । రాజ్యవైభవములు సీతారాములకొసగ గిరి॥ మంగళమని ॥

బ ల రా మా వ తా ర క థ.

ప్రశ్నము.

గీ॥ ఎవ్వరయ్య మీర లేప్పేరు గలవార । [illegible] నట [illegible] వార [illegible] కీర్త్య । [illegible] [illegible] నే గు డించితి [illegible] । [illegible] మగ[illegible] వా[illegible] [illegible] పుము ।

క [illegible] కారము॥ మీ యొక్క వేషభావములు । మీ యొక్క ప్రి[illegible]ము [illegible] మీ [illegible] । మీ [illegible] తారము వేష భ[illegible]యక [illegible] [illegible] వైవల[illegible]మా । [illegible] । [illegible]మా॥ చారుతరంబగ, కారుణ్యము [illegible] [illegible] దుతియ్య నిపలుకుల ॥ [illegible]మా ।

ప్రత్యుత్తరము

గీ॥ జయవిజయులార మన్న [illegible] । వేట[illegible]తో మెరలిప్పుడు విశదఘటిత । [illegible] సంగతులిమ్ముగాను । చెప్పవలెగా [illegible] దీక్ష తోడ ॥

గీతాలంకారము ॥ ఇలజరాసంధకంసాది ఖలులనణచి। శిష్టజనరక్షణము జేయు దృష్టిచేత। దనరు బలరామ కృష్ణావతారములను। మేము దాల్చితిమి నృపుడు ప్రేమమీరగను ॥ భక్తులబ్రోవ కోమలముగను। మాయొక్క నహనీయ మంజులచిత్రములు। బాయకవరలీల విభవించుటను చాల ॥ కోమలముగనూ ॥

స్తుతి-

దరువు— సౌరాష్ట్ర రాగం- ఆదితాళము.

బలరామ కృష్ణమూర్తినారాయణ ॥ నారాయణమూర్తి ॥ బలరా ॥ బలరామకృష్ణులనెడు। భవ్యనామములు దాల్చి। విలసితముగ వంశ జలధిచంద్రులగుచు ॥ బలరా ॥ సుమశరశతకోటిసుందరరూపులగుచు। సుమహితతేజులగుచు। శోభనమూర్తులగుచు ॥ బలరా ॥ రామాభిరాములగుచు। ప్రేమతో భక్తజనుల। కామితార్థముల నెల్లను గుణముతో నిచ్చుటకు ॥ బలరామ ॥ శ్రీమన్మృత్యుంజయ। భూమీశ్వరుని బ్రోవ। గోమలచిత్తులైన। స్వామినారాయణమూర్తి ॥ బలరామకృష్ణ॥

మంగళము

దరువు—ఆనంద భైరవి రాగము- ఆదితాళము.

ఇందిరేశునకు మంగళం సూర్యేందు నేత్రునకు ॥ మం ॥ గరుడవాహనునకు । కరిరక్షకునకు । గరివ రథునకు ॥ మంగళం ॥ యిందిరేశునకు ॥ దానవారునకు కామజనకునకు ॥ శ్రీశంకరునకు ॥ మంగళం ॥ యిందిరేశు ॥ పురుషోత్తమునకు కరుణాకరునకు మురహరునకు శుభమంగళం ॥ యిందిరేశునకు ॥ శంకరప్రియునకు శౌరునకు । సర్వలోకవరదునకు మంగళం ॥ యిందిరేశునకు మంగళం ॥

బుద్ధావతారకథ.

ప్రశ్నము.

గీ॥ ఎవ్వరయ్యా మీర లోకపూజ్యులవార । యెచటనుండు వారలిచటికిప్పు । డేమి కారణమున న గుడెంచితిరెట్టి మహిమగల్గు వారో మాకు జెప్పుడు॥

కందాలంకారము॥ మీ యొక్క వేషభాషలు । మీ యొక్క పరితాపములను మీచరితంబుల్ । మీ యొక్క పేరు వే సభ । దాయక సెలవియ్యవల యు దైవలలామా । తారకనామా। తత్వార్థినో

మా॥ చారుతరంబగు కారుణ్యమునతడు । తీరం
త వెల్వడతియ్యని పలుకుల ॥ దైవలలామా ॥

ప్రత్యుత్తరము.

గీ॥ ద్వ్యాగపాలులారా। ధన్యజీవనులారా। మీ
రలిపుడు మాస్మకోరియడిగి । నట్టికథలమేము న
న్నాత్మబుగనిడు । దశ్వాసము వినుంపి తేటపడగ॥
ంగతాలంకారము ॥ శ్రీజగన్నాథుడు నెడిసుతే
త్రి మంగళాల సుప్రసిలతోకూడ భవ్యముగను।
భక్తగణముల గరుణాగ్రిసక్తిచేత । బౌలుపగను
బోధిచుచుండె బుద్ధుడా ॥ సజ్జనాపదసాధు
లముయిద్ధరణిలోపరి । శుద్ధాత్మప్రదగు । బుద్ధి
మంతుల నెల్ల సిద్ధాంతముగబోధిపు ॥ బుద్ధదేవు
లమూ ॥

స్తుతి

దరువు — పాడంగరాగము - ఆదితాళము.

బుద్ధావతారుడైనాడయ్యా । నారాయణ
మూర్తి ॥ బౌద్ధావతారుడగుచు । భవ్యమితహా
రుడగుచు । శుద్ధస్వరూపుడగుచు । బుద్ధిమంతుల
బోధిచు ॥ బుద్ధా ॥ దానవోపకోషణముకు వాస
వపోషణుడు । రాసకేళితోషణుడు రాజకమ

హావణుండు ॥ బుద్ధా ॥ భక్తలోకరక్షకు | పాతకవిదారకుండు శాస్త్రప్రదాయకుండు నిజనరక్షకుండు ॥ బుద్ధావతారు ॥ శ్రీ సశ్రీ పృథ్వీంజయశ్రీనాథపాలుడైన | శ్రీతి [illegible] సిలాధవుడు | చిత్రవిచిత్రముగ ॥ బు ॥

మంగళము

బౌద్ధావతారునకు | భవ్యాంతరంగునకు | సిసంసేవ్యునకు శ్రీధరునకు ॥ జయమంగళం ॥ సశుభమంగ ॥ ఇందుధరమిత్రునకు సింధురాగమనునకు | మందహాసాస్యునకు | మాధవునకు ॥ మంగ ॥ కుందజదంతునకు | కందర్పజనకునకు | బృందారకేశునకు శ్రీనివాసునకు ॥ జయమంగ ॥ నియంతమృత్యుంజయనిర్మలకపాలునకు | దయితాసద్గుణ పూర్ణభావునకు ॥ జయమంగళం.

కల్క్యవతారకథ.

ప్రశ్నము-

గ॥ ఎవ్వరయ్యామీరలేపేరుగలవార | లేవటనుండివారలిచటికిప్పు | డేమికారణమున నేగుదెంచితిరెట్టి | మహిమగల్గువారో మాకు జెపుడు ॥

కందాలంకారము॥ మీయొక్క వేషభాషలు యొక్క ప్రతాపములను మిచరితంబుల్ । యవతారము వేషభ । దాయక సెలవియ్యవల దైవలాలమా। తారకనామా। తత్వాబ్ధిసోమా చాపితనంగు కారుణ్యామూనతమ । తెరంత దెలు డు యియ్యసిపలుకుల ॥ దైవలలామా ॥

పరిశ్యగరము

గీ॥ జయవిజయులార మద్భక్తచతుకులార వేడ్క తోమీరకిప్పుడు విశదఫణిల । మమ్మున్న నసంగతులిచ్చగాను । దెల్పెదిముగానవినరయ్యాడ తుట్టోడ ॥

గీ॥ కలియుగంబులో నకలిపురుషాఖ్యుండు । వెలసినందువలన విశ్వమెల్ల । గలుమమగుటచేత గడగితత్కలిదోష । ఖండనంబు జేయ బరిబలియి పుడు ॥

కందాలంకారము॥ తురగాననరకాయము। లరుదుగశోభిల్ల విస్మయావహరీతిన్ । సుగుచి రకల్కావతారము। ధరియించుచువచ్చినాము; ద న్యాత్ములారా ॥ దాసులనేలుతలపులుమీరా ॥ వాసిగాను కలిదోషములను బాపుచు । భాసురం

జవరదునకు ॥ మంగళం ॥ మృత్యుంజయరా
జునకు । మృత్యుంజయమిత్రునకు । సర్వేస్వ
రునకు । నిత్యశుభదాయకునకు ॥ మంగళం ॥
వ॥ శ్రీమన్నారాయణమూర్తి వారి వివిధంబు
లైనయవతారంబులను జూపి వారజనంబు
గాకె వైకుంఠంబునకు విచ్చేసినవంతరంబు
న దేవేంద్రుడు తనతనయునకు పుణ్య
మని సామ్రాజ్యంబునకు నిర్వేరపఱి యాతి
గొని యేలుచుండెను ॥

కథముగిసినది.

శ్రీమన్నిశ్శంకసీతమాంబావిరచితంబగు

దశావతార కీర్తన.

రామలేరి । రాజీవనేత్రి ॥ రాము ॥ శ్రీక
మలాభూషణులై నిజభక్తులనతిదయనేలిన । రా
మలేరి । మీనరూపమును బూని వేదముల కావ
ఁగబ్రహ్మకొసఁగి నిచ్చిన ॥ రాము ॥ కూర్మం
బైకవ ఘనరము మోయుచు నెలమిగా సుధ
స్త్రాంబుధిలోఁ దిరిగిన ॥ రాము । రమ్యముగాన । ర

బుగబ్రిజలఖ వ్యాత్తులను జేయు ॥ ధన్యాత్ముల
స్తుతి

దరువు — సౌరాష్ట్రరాగము. ఆదితాళము. ౧

కలికిస్వరూపుడైనాడయ్యా ॥ నారాయణమూ
ర్తి ॥ కలి ॥ కలికిస్వరూపుడైనాడు ॥ కలిదోవ
రియనుడు ॥ బలభిన్ముఖ్యసేవితగుణుడు ॥ విలసన్మహి
మగలుడు ॥ కలికిస్వరూపు ॥ మానినీమానసమావన
ము ఘనకరుణాసాంద్రుడగుచు ॥ వినతరక్ష
కుచు ॥ కనకచేలుడగుచు ॥ కలికి ॥ దీనమం
దారుడగుచు ॥ దేవాధిదేవుడగుచు ॥ మానితోదా
రుడగుచు ॥ మహనీయరూపుడగుచు ॥ కలికి ॥
శ్రీమన్నృసింహరాజ క్షితిపాలపాలుడైన ॥ స్వామి
శ్రీభూమినీలాకామి ॥ కామితవరదుడు ॥ కలికిస్వ
రూపుడైనాడయ్యా ॥

మంగళము-

కలికిస్వరూపునకు కాంచనచేలునకు ॥ కలిక
లుషహారునకు ॥ కనదబ్జనేత్రునకు ॥ మంగళం ॥
బాలేందుఫాలునకు ॥ పద్మాలయేశునకు ॥ శ్రీలవిలా
సునకు శ్రితభక్తపాలునకు ॥ మంగళం ॥ వీరాధి
నాయకునకు ॥ విశ్రితాచారునకు ॥ సారసనేత్రునకు

1.5368